విశాలాంధ్ర శ్రీకాకుళం
బుధవారం 2, అక్టోబరు 2024

కొత్తమ్మతల్లి ఉత్సవాల్లో అన్నదాన కార్యక్రమానికి రూ.లక్ష విరాళం

విశాలాంధ్ర/టెక్కలి/కోటబొమ్మాళిలో : కొత్తమ్మతల్లి ఉత్సవాల్లో అన్నదానానికి వ్యాపారవేత్త అందవరపు సంతోష్ కుమార్, బోయిన గోవిందరాజులు కేంద్ర, రాష్ట్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, కింజరాపు అచ్చెన్నాయుడు లకు లక్ష రూపాయలు విరాళంగా మంగళవారం చెక్కును అందజేశారు. కోటబొమ్మాళి కొత్తమ్మతల్లి ఉత్సవాల్లో భాగంగా మూడు రోజుల పాటు ఏర్పాటు చేసిన ఉత్సవాల్లో పాల్గొన్నారు. విరాళం అందించిన దాతలను కేంద్ర, రాష్ట్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, అచ్చెన్నాయుడు లు అభినందించారు.

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ప్రయత్నాలు ఆపాలి

ఏఐఎస్ఎఫ్, పిడిఎస్యు, ఏఐవైఎఫ్ సంఘాలు డిమాండ్

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : ఆంధ్రుల హక్కు అయిన విశాఖ స్టీల్ ప్లాంట్ కు సొంత ఘనులు కేటాయించి, సెయిల్ లో విలీనం చేసి ప్రభుత్వ రంగంలో కొనసాగించాలని, ప్రైవేట్ పరం చేస్తే సహించేది లేదని పలు విద్యార్థి, యువజన సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద మంగళవారం విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎస్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. వినోద్, ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం. యుగంధర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సీహెచ్. రవి, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొన్న శ్రీనివాసరావు లు మాట్లాడుతూ లాభార్జనగల విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరణ చేయాలన్న ఆలోచనను కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షలాది మందికి ఉపయోగపడుతున్న విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం అన్ని వర్గాల ప్రజలను ఏకతాటిపైకి తీసుకొస్తామని చెప్పారు. రాష్ట్ర విభజన హామీలను మోదీ ప్రభుత్వం విస్మరించిందని, వీటి పైన ప్రధాని మోడీని బిజెపి రాష్ట్ర నాయకులు ఎందుకు ప్రశ్నించడం లేదని నిలదీశారు. విశాఖ ఉక్కు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిద్ర నటిస్తుందని, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి కి రాష్ట్ర ప్రయోజనాల కన్నా వ్యక్తిగత ప్రయోజనాలు ఎక్కువయ్యాయని మండిపడ్డారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న దీక్షలు,ధర్నాలకు ప్రజలందరూ పూర్తి సంఘీభావం తెలపాలని పిలుపునిచ్చారు. ఇంతవరకు కూడా విశాఖ స్టీల్ ప్లాంట్ కు సొంత గనులు లేవని వెంటనే సొంత గనులు ఏర్పాటు చేయాలని వారు అన్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆలోచన వెనక్కు తీసుకోవాలని, ఎందరో భూములు, 32 మంది ప్రాణ త్యాగాలతో ఏర్పడ్డ ఆంధ్ర రాష్ట్రం కి తలమానికం అయిన విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రభుత్వ రంగం లోనే కొనసాగించాలని, లేని పక్షం లో అన్ని విద్యార్థి యువజన సంఘాలను కలుపుకొని పోరాటం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు కూర్మా రావు, శ్యామ్, కాళీ , ఏఐవైఎఫ్ నాయకులు వసంతరావు, నరేష్, కిరణ్ పిడిఎస్యు నాయకులు ఎస్. రవి తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం టౌన్ : ఆంధ్రుల ఆత్మబలి దానాలతో సాధించిన విశాఖ స్టీల్ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే చర్యలు చేపట్టాలని లేకపోతే ఐక్య ఉద్యమాలు ఉధృతం చేస్తామని అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు హెచ్చరించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ ఆపాలని, సెయిల్ లో విలీనం చేసి స్టీల్ ప్లాంట్ ను పరిరక్షించాలని కోరుతూ స్టీల్ ప్లాంట్ పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా పిలుపులో భాగంగా అఖిలపక్ష కార్మిక సంఘాలు ఆధ్వర్యంలో శ్రీకాకుళంలో ఏడు రోడ్ల జంక్షన్ వద్ద రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. ప్రజా నాట్యమండలి కళాకారులు చింతాడ. రామచంద్రరావు, ఎస్. శ్రీనివాస్ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం పాటలు పాడుతూ పోరాటానికి మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా పలు సంఘాలు నాయకులు మాట్లాడుతూ బిజెపీ మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ పరిస్థితి మరింత ఆందోళనకరంగా తయారయిందని, రోజు రోజుకీ పరిస్థితి దిగజారిందని అన్నారు. మూడు బ్లాస్ట్ ఫర్నేస్ లలో 2బ్లాస్ట్ ఫర్నేస్ మూతపడగా విశాఖ స్టీల్ ఉత్పత్తి సామర్థ్యం సాలీనా 73 లక్షల టన్నులు ఉండగా గత సంవత్సరం 45 లక్షల టన్నులు మాత్రమే ఉత్పత్తి చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. విశాఖ స్టీల్ దేశంలోనే నాణ్యమైన డిమాండ్ ఉన్న స్టీల్ అని, కావాలనే ఉత్పత్తి తగ్గించి కేంద్ర బీజేపీ విశాఖ స్టీల్ ను నష్టాల్లోకి నెట్టి ప్రైవేట్ కు అప్పగించాలని కుట్ర చేస్తున్నదని ఆరోపించారు. దేశంలో అన్ని స్టీల్ ప్లాంట్లకు సొంత గనులున్నా ఒక్క విశాఖ స్టీల్ ప్లాంట్ కు మాత్రమే సొంత గనుల్లేవని అన్నారు. సొంత గనులున్న ప్రైవేట్, ప్రభుత్వ కంపెనీలు ఇనుప ఖనిజం త్రవ్వి తీసుకోవడానికి టన్నుకు రూ.500 మాత్రమే ఖర్చు అవుతుందని కానీ విశాఖ స్టీల్ ప్లాంట్ ఇనుప ఖనిజం టన్ను రూ.5,940/- పెట్టి మార్కెట్ లో కొనాల్సి వస్తున్నదని అన్నారు. నూతన ప్రభుత్వం వచ్చిన తర్వాత విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ను కేంద్ర స్టీల్ మంత్రి కుమార స్వామి, సహాయ మంత్రి శ్రీనివాస్ వర్మలు స్టీల్ ప్లాంట్ ను సందర్శించారని విశాఖ స్టీల్ ప్లాంట్ దేశంలోనే అత్యుత్తమమైనదని అన్నారని గుర్తు చేశారు. 45 రోజుల్లో విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ను రక్షించేందుకు ప్రణాళికతో ప్రధాని మోడీని ఒప్పించి విశాఖ స్టీల్ ప్లాంట్ ను పూర్తి సామర్థ్యంతో నడిపిస్తామని ప్రకటించారని కానీ ప్లాంట్ పరిరక్షణకు చర్యలు చేపట్టకపోగా, ప్లాంట్ ను నాశనం చేయడానికి అన్ని ప్రయత్నాలు ముమ్మరం చేసిందని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ పుట్టినప్పటి నుండి కేంద్ర ప్రభుత్వం పెట్టిన పెట్టుబడి కేవలం రూ.5 వేల కోట్లు మాత్రమేనని, కానీ విశాఖ స్టీల్ ప్లాంట్ ఇప్పటి వరకూ పన్నులు, డివిడెండ్ల రూపంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు రూ.58 వేల కోట్లు పైగా చెల్లించిందని తెలిపారు. రాష్ట్రంలో అతి పెద్ద భారీ పరిశ్రమ.64 గ్రామాల ప్రజలు 24వేల ఎకరాల భూములను రైతులు త్యాగం చేశారని అన్నారు. 32 మంది ప్రాణ త్యాగాలతో, వామపక్ష ఎంఎల్ఏ, ఎంపిల రాజీనామాలతో ఆంధ్రప్రదేశ్ ప్రజలు విశాఖ స్టీల్ ను సాధించుకున్నారని గుర్తు చేశారు. ఈ దీక్షలలో సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సి.హెచ్.అమ్మ న్నాయుడు, పి.తేజేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు కె.నాగమణి, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి అనపాన.షణ్ముఖరావు, చిక్కాల.గోవిందరావు, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఉప్పాడ సూర్యనారాయణ, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు చుక్క రాము, పంచిరెడ్డి అప్పారావు, ముడిదాన భాస్కర రావు, వైఎస్ఆర్ టియు జిల్లా ఉపాధ్యక్షులు రౌతు. శంకరరావు, ఎస్. వెంకటరావు, సాహితీ స్రవంతి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసు, స్టీల్ ప్లాంట్ యూనియన్ నాయకులు కూన.వెంకటరావు, సిఐటియు జిల్లా నాయకులు బి.కృష్ణమూర్తి, అల్లు.మహాలక్ష్మి, ఎన్.వి.రమణ, ఎమ్.ఆది నారాయణ మూర్తి,ఆర్.ప్రకాశరావు, పి.గోవి, నాగార్జున అగ్రికెమ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.సత్య న్నారాయణ, యన్.నాగేశ్వరరావు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎన్‌బలరాం, మెడికల్ రిప్స్ యూనియన్ నాయకులు బి.వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం దుకాణాలు సిబ్బంది నిరసన

విశాలాంధ్ర - టెక్కలి : మద్యం దుకాణాలలో పనిచేస్తున్న సిబ్బంది మంగళవారం స్థానిక దుకాణాలు వద్ద నిరసన చేపట్టారు. గత వైసిపి ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన ప్రభుత్వ మద్యం దుకాణాలలో కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్నామని, తాజాగా నూతన ప్రభుత్వం కొత్త పాలసీ విధానంతో తమకు ఉద్యోగ భద్రత లేదని, తమకు ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మద్యం పాలసీ విధానంతో ప్రభుత్వం మద్యం షాపులు గడువు పూర్తి కావడంతో తమ ఉద్యోగాలను కోల్పోయి రోడ్ల మీద పడతా మని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం మమ్మల్ని, మా కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని మాకు ఉద్యోగ భద్రత కల్పించి న్యాయం చేయాలని కోరుతున్నారు.

అర్హులందరికీ పింఛన్లు పంపిణీ చేస్తాం!

ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి

విశాలాంధ్ర - నరసన్నపేట : నియోజక వర్గంలోని అర్హులందరికీ పింఛన్లు పంపిణీ చేస్తామని నియోజకవర్గ ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి అన్నారు. మంగళవారం మండలంలోని దేవాది గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని, వృద్ధులకు, వితంతువులకు పింఛన్లు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం గ్రామాల్లోని అర్హులైన పింఛన్దారులు ఇంటికి వెళ్లి, పింఛన్లు అందిస్తున్నామన్నారు. అలాగే సమర్థవంతమైన నాయకుడు పరిపాలన అందిస్తే, రాష్ట్ర ప్రజానీకానికి నిరంతరం న్యాయం జరుగుతున్నదని, దీనికి ఉదాహరణగా ఈ పింఛన్ల కార్యక్రమం నిలుస్తుందని తెలిపారు. అనంతరం ఆయన సచివాలయ సిబ్బంది పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, శిమ్మ చంద్రశేఖర్, ధర్మాన ఆశ్రిం నాయుడు, జి. లక్ష్మణరావు, గొరివిల్లి రఘునాథ్, సూర్యారావు, డి. గంగరాజు, ధర్మాన సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మానసిక ఒత్తిడిని జయిద్దాం..మత్తు పదార్థాలకు దూరంగా ఉందాం

జనసేన నాయకులు, ప్రముఖ వైద్యులు డాక్టర్ దానేటి శ్రీధర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : నేటి పోటీ ప్రపంచంలో తోటి వ్యక్తులతో పోల్చుకుని మానసిక ఒత్తిడికి గురవుతున్నారని అందువల్లే ఎక్కువగా అనారోగ్యం బారిన పడుతున్నారని జనసేన నాయకులు, ప్రముఖ వైద్యులు డాక్టర్ దానేటి శ్రీధర్ అన్నారు. నగరంలోని యునైటెడ్ ఎన్‌జీవో ఆధ్వర్యంలో చేపడుతున్న ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా చేపట్టిన కలసి నడుద్దాం... మనసుని జయిద్దాం అనే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం 2024 థీమ్, " ఇది పని ప్రదేశంలో మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన సమయం ", వృత్తిపరమైన వాతావరణంలో మానసిక ఆరోగ్య మద్దతు పెరుగుతున్న అవసరాన్ని నొక్కి చెబుతుందన్నారు. అవసరమైన విషయాల గురించి ఎక్కువగా ఆలోచించడం వల్ల మానసిక ఒత్తిడి కలుగుతుందన్నారు. దీని వల్ల నిద్ర లేకపోవడం, అతిగా ఆకలి వేయడం వంటివి జరుగుతాయని, మనకు తెలియకుండా తీవ్రమైన అనారోగ్యం బారిన పడుతున్నామని వివరించారు. దీని వల్ల శరీరంలో అవయవాలు దెబ్బతిని మనిషిని శారీరకంగా, మానసికంగా బలహీన పరుస్తున్నాయని తెలిపారు. అలాగే కొందరు ఒత్తిడిని జయించేందుకు మద్యపానం, డ్రగ్స్ వంటి వాటికి అలవాటు పడుతున్నారని చెప్పారు. సామాన్య, మధ్య తరగతి ప్రజలు కూడా మత్తు పదార్థాల బారిన పడి మరిన్ని ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయి ఒత్తిడిని తట్టుకోలేక చిన్నవయసులోనే తనువు చాలిస్తుండడం బాధాకరమైన విషయమని చెప్పారు. ప్రతీ రోజూ ధ్యానం, వ్యాయామం ద్వారా మానసిక ఒత్తిడి నుంచి బయట పడవచ్చునని తెలిపారు. మానసిక ఒత్తిడికి గురయ్యే వారిలో గుండె జబ్బులు, తీవ్రమైన తలనొప్పి, నిద్రలేమి వంటి సమస్యలు అధికంగా విన్పిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో గీత శ్రీకాంత్, రాజశేఖర్, న్యూ బ్లడ్ బ్యాంక్ మణి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుండే ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి

విశాలాంధ్ర - టెక్కలి : విద్యార్థి దశ నుండే ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి ఏపీపీఎస్టీఎఫ్ కన్వీనర్ బి శ్రీనివాసరావు అన్నారు. ఈ సందర్భంగా మండలంలో స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ఆవరణంలో మండల స్థాయి చెకుముకి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు కుప్పిలి కామేశ్వరరావు, డాక్టర్ లక్ష్మణరావు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం పెరగడానికి జన విజ్ఞాన వేదిక ఇలాంటి పరీక్షలు నిర్వహిస్తుందని తెలిపారు. విద్యార్థులలో మూఢనమ్మకాలు పోగొట్టడానికి అవసరమైన శాస్త్రీయ రుజువులను కొన్నింటిని ఉదాహరణలుగా చెప్పుకోవచ్చు అని తెలిపారు. అనంతరం బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి పరీక్షా పత్రాలను ఆవిష్కరించారు. ఈ చెకుముకి పరీక్షలలో మండల స్థాయిలో ప్రభుత్వ పాఠశాల విభాగము నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సీతాపురం ప్రథమ స్థానం కైవసం చేసుకోగా, జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల టెక్కలి ద్వితీయ స్థానం కైవసం చేసుకుని జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించారు. అలాగే ప్రైవేట్ పాఠశాలల విభాగము నుండి రవీంద్ర భారతి హై స్కూల్ టెక్కలి జిల్లా పోటీలకు అర్హత సాధించినట్లు తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ను అందజేశారు.

రైతులు పంట నమోదు, ఈకేవైసీ తప్పనిసరి : అగ్రికల్చరల్ ఏడి జగన్మోహన్

విశాలాంధ్ర - కవిటి : రైతులు పండించే పంట నమోదు అలాగే ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ జగన్ మోహన్ రైతులకు సూచించారు. ఈ మేరకు మంగళవారం మణిక్యపురం, బల్లి పుట్టుగ గ్రామాలలో పొలంపిలుస్తుంది కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఏడి జగన్ మోహన్ మాట్లాడుతూ భూమి సారవంతంగా ఉండే విధం గా పచ్చి రొట్ట పైరులు సాగు చెయ్యాలని అన్నారు. రైతులకు కావలిసిన వ్యవసాయ పనిముట్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు.వరి పంట పొలాన్ని పరిశీలించి పురుగు, తెగుళ్ళుకు అసిఫేట్ 2 గ్రాములు ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చెయ్యాలని రైతులకు సూచించారు. తాటాకు తెగులుకు ప్లాంటోమైసిన్ 1 గ్రాము ఒక లీటరు నీటికి పిచికారి చేయాలన్నారు. ఉద్యాన వన శాఖ ద్వారా కొబ్బరీ మొక్కలు పంపిణీ మరియు డ్రిప్ మరియు స్ప్రింక్లర్స్ పైప్ లు కోసం ఉద్యానశాఖ అధికారిని మాధవీలత తెలియ చేసారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి బడగల దుర్గాప్రసాద్, వి ఏ ఏ అన్వేష్, జగదీశ్, ఎంపీఈవో లలిత కుమారి, కూటమి నాయకులు బార్ల జనార్దన, బృందావన్ దోళై(పాండు) పిన్నింటి రాజబాబు, బృందావన్ దొళై, కేశవరావు, రత్నాకర్ బి.దుర్యోధన సాహు పాల్గొన్నారు.

బాల్ బ్యాట్మెంటన్ జాతీయ పోటీలో పలాస విద్యార్థి ప్రతిభ

విశాలాంధ్ర - పలాస : హర్యానా రాష్ట్రంలో ఇటీవల జరిగిన 43వ సబ్ జూనియర్స్ బాల్ బ్యాడ్మింటన్ జాతీయ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ ప్రథమ స్థానం కైవసం చేసుకుంది. ఆంధ్రప్రదేశ్ జట్టుకు పలాసకు చెందిన పదవ తరగతి విద్యార్థి జి.ఛాయకిరణ్ ప్రాతినిత్యం వహించారు. ఈ సందర్భంగా ఛాయ కిరణ్ ను జాతీయ బాల్ బ్యా డ్మింటన్ క్రీడాకారుడు, జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అధ్యక్షులు, పలాస కాశీబుగ్గ మాజీ మున్సిపల్ చైర్మన్ కోత పూర్ణచంద్రరావు గోల్డ్ మెడల్ తో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని రాబోయే రోజుల్లో స్పోర్ట్స్ కోటా ద్వారా ఉన్నతమైన ఉద్యోగాలు సంపాదించు కోవచ్చని అన్నారు. గ్రామీణ క్రీడ అయిన బాల్ బాల్ బ్యాడ్మింటన్ క్రీడలు పూర్వ వైభవం తీసుకు రాడంతో పాటు అంతర్జాతీయ స్థాయిలో ఈ క్రీడను గుర్తింపు వచ్చే విధంగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు దృష్టికి తీసుకువెళ్లి కృషి చేస్తున్నామని అన్నారు.

కొత్తమ్మ తల్లికి పట్టు వస్త్రాలు సమర్పించిన కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మలి మండలం కోటబొమ్మలి గ్రామంలో వేంచేసి ఉన్న కొత్తమ్మ తల్లికి, కేంద్ర విమాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు మంగళ వారం పట్టు వస్త్రాలు సమర్పించారు. పొట్టమ్మ తల్లి ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్, ఎస్పీ కె.వి. మహేశ్వరెడ్డిలు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అంతకు ముందు వారికి ఆలయ సాంప్రదాయం ప్రకారం దేవాదయ శాఖ ఆలయ మేనేజర్ వాకచర్ల రాధాకృష్ణ, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్ స్వాగతం పలకగా, వేదపురోహితులు సుసరాపు గణపతిశర్మ, లక్ష్మీకాంతం శర్మలు, అరసవెళ్ళి ఆలయ పురోహితులు పూర్ణకుంభంతో వేదమంత్రోచ్ఛారణల మధ్య ఆలయంలోనికి కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు దంపతులు అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తర్వాత ఆలయ ముఖమండపంలో పురోహితులు ఆలయ సాంప్రదాయం ప్రకారం, పూజలు నిర్వహించి ప్రసాదాన్ని ఇచ్చి కొత్తమ్మతల్లి విశిష్టతను వివరించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, కొత్తమ్మతల్లి కృపా, కటాక్షాలతో తమ కుటుంబం రాజకీయంగా ఇంత స్థాయికి ఎదిగామని, కొత్తమ్మతల్లి అండలు ఉంటే ఎంతటి పనినైనా చేయించుకొని ముందుకు సాగగలమన్న విశ్వాసాన్ని వ్యక్తం చేసారు. కొత్తమ్మతల్లి ఆలయం నుండి మెయిన్‌రోడ్డు మీదుగా మంత్రి, ఎం.పిలు నడుచుకుంటూ మెయిన్‌రోడ్డుపై ఏర్పాటు చేసిన దుర్గా విగ్రహం వద్ద పూజలు నిర్వహించి దర్శనం చేసుకున్నారు. అలాగే ఆర్టీసి కాంప్లెక్స్ వద్ద గల కోటదుర్గమ్మతల్లిని కూడా దర్శించుకున్నారు. ఈ కార్యక్రమాల్లో వారితో పాటు నరసన్నపేట, శ్రీకాకుళం ఎమ్మెల్యేలు బొగ్గు లక్ష్మణరావు, గొండు శంకర్ పాటు పలువురు ప్రజాప్రతినిదులు, అదికారులు పాల్గొన్నారు. స్థానిక శ్రీ కొత్తమ్మతల్లి ఉత్సవాలు మంగళవారం ఉదయం ప్రారంబించిన సందర్భంగా, అమ్మతల్లి గుడిలో ఉన్న అమ్మవారి జంగిడిని అసాదీల కుటుంబీకుల పెద్ద తలకపై పెట్టుకోని అమ్మతల్లికి నిలయమైన రెడ్డిక వీదికి చెందిన కమ్మకట్టు చిన్నఅప్పలనాయుడు ఇంటి వరకు ఊరేగింపుగా తీసుకువెళ్లారు. మేళా, తళాలతో పెద్ద ఎత్తున పేరంటాలు జంగిడి వెనుక పెద్దఎత్తున తరలి వెళ్లారు. మాజీ సర్పంచ్ కల్లి లక్ష్మణరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు కల్లి నాగయ్యరెడ్డి తదితర పెద్దలు ఈ ఊరేగింపులో తరలివెళ్లారు.

సనాతన ధర్మ పరిరక్షణలో అందరూ భాగస్వామ్యం కావాలి...

విశాలాంధ్ర - టెక్కలి : జనసేన పార్టీ అధ్యక్షులు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పల్లె పల్లెలో దీపారాధన కార్యక్రమంలో భాగంగా సనాతన ధర్మ పరిరక్షణ కోసం ప్రాయశ్చిత్త దీక్ష పల్లె పల్లెకూ తీసుకువెళ్లాలి అనే ఆయన పిలుపు మేరకు టెక్కలి మండలం తేలినీలాపురం గ్రామంలో జనసేన పార్టీ టెక్కలి నియోజకవర్గ ఇన్చార్జ్ కణితి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ దీపారాధన కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా కణితి కిరణ్ మాట్లాడుతూ కోట్లాది మంది హిందువుల మనోభావాలతో చెలగాటం ఆడుకునేలా గత ప్రభుత్వ హయాంలో తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడకం జరిగిందని, దీనిని నిరసిస్తూ పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్ష పిలుపులో భాగంగా దీపారాధన చేపట్టామని తెలియజేసారు. సనాతన ధర్మ పరిరక్షణలో అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. దోషులను వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నందిగాం మండల అధ్యక్షుడు చిరంజీవి, జిల్లా కార్యదర్శి షణ్ముఖ, టెక్కలి నియోజకవర్గ నాయకులు గవరయ్య, కుమార్ స్వామి, త్రివేణి, హరి, వెంకటరమణ, గడ్డాయి భాస్కర్, విశ్వనాధం, గిరి,శాంతారావు, నరేష్, గోపి, రామకృష్ణ, గ్రామ జనసైనికులు సంతోష్, దినేష్ మరియు వీర మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రణాళికలతో విద్యను అభ్యసించాలి

విశాలాంధ్ర - పలాస : విద్యార్థులు ప్రణాళికతో విద్యను అభ్యసించాలని తద్వారా ఉన్నత శిఖరాలకు చేరవచ్చని ప్రజ్ఞా డిగ్రీ కళాశాల డైరెక్టర్ ఏవీకే శాస్త్రి అన్నారు. మంగళవారం పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి పద్మనాభాపురం వద్ద ఉన్న ప్రజ్ఞ జూనియర్ అండ్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ఫ్రెషర్స్ డే కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా జాతీయ సేవ పథకం కొత్త యూనిట్ ను కళాశాల డైరెక్టర్ ఏ వి కె శాస్త్రీ ప్రాంభించగా,మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ తో కూడిన విద్యను అభ్యసిస్తే మంచి ఫలితాలు సాధిస్తారని అని అన్నారు..రాబోయే పబ్లిక్ పరీక్షలకు ప్రతి ఒక్క విద్యార్థి చక్కటి ప్రణాళిక వేసుకొని ముందుకు సాగాలని కోరారు.మంచి మార్కులు తీసుకువచ్చి ఉన్నతమైన స్థానాల్లో ఉండాలని ఆకాంక్షించారు .ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. కార్యక్రమంలో జూనియర్ మరియు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ లు డి.నారాయణరావు, ఖగేష్, ఏవో ఈశ్వరరావు మరియు అధ్యాపక బృందం పాల్గున్నారు.

చెకుముకి విజేతలుగా లఖీదాసుపురం విద్యార్థులు



విశాలాంధ్ర - నందిగాం : మండలం స్థాయిలో 14 జడ్పి ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులకు స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళ వారం జరిగిన చెకుముకి టాలెంట్ పరీక్షల్లో పాల్గొన్న లక్కీ దాసుపురం జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు విద్యార్థులుగా నిలిచారు విజేతలైన జస్వంత్ సాయి భారతి తనీష్ లకు నందిగామ లకిదాసు పురం పాఠశాలల ప్రధానో పాధ్యాయులు ఎర్నాకుల హరిబాబు చిలికి కృష్ణారావు అభినందించారు.

విద్యార్థులతో బాపూ చిత్రరూపం

విశాలాంధ్ర - రణస్థలం : అక్టోబర్ 02 తేదీ గాంధీ జయంతి సందర్భంగా స్థానిక రణస్థలం మండలం కొండములగాం ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ పి.శ్రీధర్ ఆధ్వర్యంలో విద్యార్థులతో తామాడ. ప్రసాద్, పి. కృష్ణ పి. లక్ష్మణరావు (తెలుగు) ఉపాధ్యాయులతో పాటుగా సూర్యప్రకాష్ (మాథ్స్) పి.ఈ.టి రాము విద్యార్థులను క్రమశిక్షణగా గాంధీ చిత్రాన్ని సుమారు 600 విద్యార్థులు 120 అడుగులు పొడవు 120 అడుగులు వెడల్పు తో బాపూ చిత్రం వచ్చేలా కూర్చోపెట్టిన ప్రదర్శన అందర్ని ఆకట్టుకుంది ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు, విద్యార్థులు ఈవేమన పాల్గొన్నారు.

డయాలసిస్ రోగులకు పెన్షన్ మంజూరు చేయాలి

సీడాప్ మాజీ చైర్మన్ సాడి శ్యాం ప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర - కవిటి : డయాలసిస్ రోగులకు పింఛన్ మంజూరు చేయాలని అలాగే ఇచ్చాపురం ప్రభుత్వ ఆసుపత్రి లో 10 బెడ్స్‌తో డైయాలసిస్ కేంద్రం ఏర్పాటుకు గత ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసిందని వీలైనంత త్వరగా ఇచ్చాపురం ప్రభుత్వ ఆసుపత్రి లో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని అధికార ప్రభుత్వాన్ని సీడప్ మాజీ చైర్మన్ సాడి శ్యాం ప్రసాద్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా మంగళవారం కవిటి మండల కేంద్రంలో గల దయాలసిస్ కేంద్రాన్ని సీడాఫ్ మాజీ చైర్మన్ సాడి శ్యాం ప్రసాద్ రెడ్డి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం కవిటీ డయాలసిస్ కేంద్రంలో రోజు 19 బెడ్‌లపై సుమారు 54 మంది కిడ్నీ రోగులకు డైయాలసిస్ సేవలు అందుతున్నాయని తెలిపారు. అదనంగా సరిపడా దయాలసిస్ యంత్రాలు, రూమ్ లు అందుబాటులో లేనందున డయాలసిస్ కొరకు వెయిటింగ్ లిస్ట్‌లో సుమారు 31 మంది ఇచ్చాపురం, కవిటి, కంచిలి మండలాలకు చెందిన రోగులు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి పరిష్కారంగా ఇచ్చాపురం ప్రభుత్వ ఆసుపత్రి లో 10 బెడ్స్ తో డైయాలసిస్ కేంద్రం ఏర్పాటుకు గతంలో ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసిందని వీలైనంత త్వరలో ఇచ్చాపురం ప్రభుత్వ ఆసుపత్రిలో డైయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేస్తారని ఆశిస్తున్నామని తెలిపారు. అలాగే కొంతమంది డయాలసిస్ తీసుకుంటున్న రోగులతో మాట్లాడినపుడు వారికి అప్లై చేసిన కూడా పెన్షన్ మంజూరు కాకపోవడం విచారకం అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలను సంబంధిత అధికారులు దృష్టికి తీసుకొని వెళ్లడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి ఎస్సి సెల్ రాష్ట్ర కార్యదర్శి చల్ల దేవరాజు పాల్గొన్నారు.

ఎస్‌జిఎఫ్ గేమ్స్‌లో ప్రతిభ కనబరిచిన మోడల్ స్కూల్ విద్యార్థులు

విశాలాంధ్ర - కవిటి : సెప్టెంబర్ నెల 29,30 తేదీలలో శ్రీకాకుళంలో జరిగిన జిల్లా స్థాయి ఎస్ జి ఎఫ్ స్కూల్ గేమ్స్ లో మండలంలోని రాజపురం ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు పాల్గొని చక్కని ప్రతిభ కనపరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయినట్లు ప్రిన్సిపాల్ ఈశ్వరరావు తెలిపారు. అండర్ 14 బాలికల విభాగంలో డి హారిక ,అండర్ 17 లో ఎస్ పార్వతి ,డి యమున,అండర్ 19 లో జీరు కల్పన, జయంతి, యమున, బాలుర విభాగంలో అండర్ 14 సంతోష్,అండర్ 17 విభాగంలో సంజయ్ జిల్లా వాలీబాల్ పోటీలలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

ఇసుక సమస్యను తీర్చండి..కలెక్టర్‌తో ఇచ్ఛాపురం శాసనసభ్యుడు డాక్టర్ బెందాళం అశోక్

విశాలాంధ్ర - కవిటి : ఇచ్ఛాపురం నియోజకవర్గంలో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ బెందాళం అశోక్ జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ను మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో కలుసుకున్నారు.ఈ మేరకు నియోజకవర్గంలోని పలు సమస్యలను.. మరి కొన్ని ప్రతిపాదనలను ఆయన ముందు ఉంచారు. ముఖ్యంగా వంశధార, నాగావళి నదులు నియోజక వర్గానికి వందల కిలోమీటర్ల దూరంలో ఉండడంతో ఇచ్ఛాపురానికి ఇసుక సమస్య తీవ్రంగా ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. స్థానికంగా రీచ్ లో లేనందున వందలాది కిలోమీటర్లు రవాణాకు వినియోగదారులు డబ్బులు చెల్లించాల్సి వస్తోంది. ప్రభుత్వం ఇసుకను ఉచితంగా ఇస్తున్నప్పటికీ డబల్ భారం పడుతుందని ప్రజా సమస్యను కలెక్టర్ ముందు ఎమ్మెల్యే ఉంచారు.అంతే కాకుండా కిడ్నీ వ్యాధిగ్రస్తులకు అందుతున్న డయాలసిస్ సేవలు సంతృప్తికరంగా లేవని తెలిపారు. వ్యాధిగ్రస్తుల సంఖ్యలో పెరుగుతు న్నప్పటికీ వారికి కలుగుతున్న సౌకర్యాలు మృగ్యమవుతున్నాయని కలెక్టర్ ముందు ఆవేదన వెలబుచ్చారు.కవిటి,సోంపేట లలో డయాలసిస్ యూనిట్లు వెంటనే పెంచాలని, ఇచ్ఛాపురం ప్రభుత్వాసుపత్రిలో నూతన డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేయాలని కలెక్టర్ను కోరారు.జిల్లాకు శివారు ప్రాంతంలో ఉన్న ఇచ్ఛాపురం నియోజకవర్గం పై ప్రత్యేక దృష్టిని సారించాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.ఇటీవలే ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా రాజపురం గ్రామసభలో హామీ ఇచ్చిన మేరకు కొబ్బరి పార్క్ ఏర్పాటు ఉద్దానం ప్రాంతంలో చేయాలని వినతి చేశారు.వేరే మండలాలలో భూ సేకరణ జరుగుతున్నట్టు తన దృష్టికి వచ్చినట్టు ఎమ్మెల్యే కలెక్టర్కు తెలిపారు.కోనసీమ తరువాత ఉద్దానం ప్రాంతంలో కొబ్బరి కి అధిక ప్రాధాన్యత ఉందని,కొబ్బరి రైతాంగాన్ని ఆదుకునేందుకు చర్యలు ఇక్కడ నుంచే మొదలు పెట్టాలని కలెక్టర్ ను కోరారు.అదేవిధంగా దీర్ఘకాలికంగా ఉన్న సమస్యల పరిష్కారంపై మరోసారి కలెక్టర్ తో సుదీర్ఘ మంతనాలను చేపట్టారు.నియోజకవర్గం సమస్యలపై సానుకూలంగా కలెక్టర్ స్పందించినట్టు శాసనసభ్యులు అశోక్ తెలిపారు.

అండర్ -19 లో మెరిసిన ఎస్ఆర్ఆర్ క్రికెట్ అకాడమీ క్రీడాకారులు

విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : బీసీసీఐ నిర్వహిస్తున్న అండర్-19 వినూ మన్కడ్ ట్రోఫీ 2024 -25 గాను ఎస్ ఎస్ ఆర్ క్రికెట్ అకాడమీ నుండి ఎంపిక కావడం శ్రీకాకుళం జిల్లాకే గర్వకారణం అని సంస్థ శిక్షకులు ఎస్ హెచ్ శ్రీనివాస్, టీ శ్రీచరణ్ అన్నారు. శ్రీకాకుళంలోని బగ్గుసరోజినీ ఆసుపత్రి ఎదురుగా ఉన్న ఎస్ ఎస్ ఆర్ క్రికెట్ అకాడమీ నుండి మంగళవారం ఒక ప్రకటనను విడుదల చేసారు. అకాడమీ నుండి అండర్ - 15కి సెలెక్ట్ అయిన మహిళా యువ క్రికెటర్లు కూడా ఉన్నట్లు చెప్పారు. వారందరికీ ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. ఈ ట్రాఫీకి ఎంపిక అయిన సందర్భంగా మరింత బాధ్యత పెరిగిందని అన్నారు. రానున్న రోజుల్లో యువ క్రికెటర్స్ కు అద్భుత శిక్షణ ఇచ్చి, వారి భవిష్యత్తుకు భరోసాగా ఉంటామని అన్నారు.

రాష్ట్ర పోటీలకు ఎంపికైన సత్యవరం విద్యార్థులు

విశాలాంధ్ర- నరసన్నపేట: రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు మండలంలోని సత్యవరం గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి, డి. లక్ష్మణరావు 200 మీటర్ల పరుగు పందెంలో సిల్వర్ మెడల్ సాధించాడు. అలాగే బి. హారిక 100 మీటర్ల పరుగు పందెంలో గోల్డ్ మెడల్, ట్రిపుల్ జంప్లో గోల్డ్ మెడల్, లాంగ్ జంప్ లో సిల్వర్ మెడల్ సాధించారు. విజేతలైన విద్యార్థులకు పాఠశాలకు చెందిన హెచ్ఎం, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

గొట్టిపల్లిలో ఉన్నత భారత్ అభియాన్ ప్రోగ్రాం

విశాలాంధ్ర-నరసన్నపేట : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల దత్తత గ్రామమైన గొట్టిపల్లిలో మంగళవారం ఉన్నత భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, డా. పి. లత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామంలోని వృద్ధులకు, చిన్నారులకు పళ్ళు పంపిణీ చేశారు. అలాగే పరిసరాల పరిశుభ్రత పైన, ఆరోగ్యం పైన గ్రామ ప్రజానీకానికి అవగాహన కల్పించారు. బహిరంగంగా మల, మూత్ర విసర్జన చేయరాదని, వంట చేసేముందు, అన్నం తినేముందు చేతులను శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. అంతేకాక ప్రాణాంతక వ్యాధులైన కలరా, డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా తదితర వ్యాధులు రాకుండా ఉండాలంటే మంచినీటిని వేడి చేసి త్రాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్, అవ్వ రవికుమార్, యు.బి. ఏ కో-ఆర్డినేటర్, పి. ఢిల్లేశ్వరరావు, కళాశాల అధ్యాపకులు, శాంతి హెమ్, పరమేశ్వరరావు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

రైతులు ఆధునిక వ్యవసాయంపై దృష్టి పెట్టాలి

పొలం పిలుస్తోందిలో అగ్రికల్చర్ ఏవో, సునీత

విశాలాంధ్ర-నరసన్నపేట : రైతులు ఆధునిక వ్యవసాయంపై దృష్టి పెట్టాలని, అప్పుడే వారు పండించిన పంటలు లాభసాటిగా ఉంటాయని, మండల వ్యవసాయ శాఖ అధికారి, కె. సునీత అన్నారు. మంగళవారం మండలంలోని చోడవరం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని ఆమె నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వరి పంటలను సందర్శించి, అనంతరం ఆమె రైతులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయంలో యంత్రాలను ప్రవేశపెట్టి, తక్కువ డబ్బు పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించే విధంగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. వ్యవసాయంలో యంత్రాలను వాడి రైతులు అధిక దిగుబడులు సాధించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

గాంధీజీ ఆశయ సాధనకు కృషి చేయాలి

విశాలాంధ్ర-కవిటి: మహాత్మా గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అడ్మినిస్ట్రేటర్ బెల్లెడ రాణి విద్యార్థులకు సూచించారు.ఈ మేరకు మంగళవారం కవిటి కళ్యాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రాంగణంలో ముందస్తుగా గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం పాఠశాల అడ్మిన్ స్ట్రేటర్ రాణి మాట్లాడుతూ గాంధీ యొక్క ఆశయాలు గాంధీ జీవితం గాంధీ స్వతంత్రంలో పోరాట ఘట్టాలు గుర్చి విద్యార్థులకు వివరించారు.ప్రతి ఒక్క విద్యార్థి స్వచ్ఛభారత్ ద్వారా మన ప్రాంతాన్ని తద్వారా దేశాన్ని స్వచ్ఛభారత్ దిశలో ముందుకు నడవడానికి విద్యార్థుల కీలక పాత్ర పోషించాలని తెలియజేశారు.అనంతరం విద్యార్థులు గాంధీజీ గుర్చి ప్రసంగించారు.అలాగే విద్యార్థులు చేపట్టిన గాంధీ వేషధారణ తోపాటు దేశ సైనికులు స్వతంత్ర పోరాట ఘట్టాల యొక్క వేషధారణ అందరిని ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చెకుముకి విద్యార్థులకు ఎంపీడీవో అభినందనలు

విశాలాంధ్ర-ఆమదాలవలస: చెకుముకి మండల స్థాయి పోటీలలో విజేతలైన విద్యార్థులకు ఎంపీడీవో వాసు దేవరావు అభినందించారు. మంగళవా రం ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో చెకుముకి టాలెంట్ టెస్ట్ 2024 మండల స్థాయి విజేతలను పరీక్షల నిర్వాహకులు ప్రకటించారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృ క్పథం పెంపొందించేందుకు ఇటువంటి టాలెంట్ టెస్ట్ లు ఎంతగానో ఉపకరిస్తా యని తెలిపారు. మండలంలో 17 పాఠ శాలలకు 60 మంది విద్యార్థులు ఈ పో టీ పరీక్షల్లో పాల్గొన్నారు. విజేతలను మండల పట్టణ స్థాయిల్లో ఎంపిక చేశా రు. ప్రథమ, ద్వితీయ, తృతీయ, స్థానా ల్లో సమాన మార్కులు వచ్చిన వారికి ఆయా స్థాయిలో ప్రాధాన్యతను కల్పిం చారు. మండల స్థాయి విజేత దూసిపేట హై స్కూల్ కు చెందిన సిహెచ్ సతీష్ కుమార్, లవ్ కుమార్, సూర్య ప్రకాష్ లో నిలిచారు. ద్వితీయ స్థానంలో జడ్పీహె చ్ఎస్ స్కూల్ అక్కులపేట, తృతీయ స్థానంలో కొర్లకోట పాఠశాల విద్యార్థులు ఉన్నారు. పట్టణ స్థాయిలో ప్రథమ ద్వితీ య స్థానాల్లో ఎస్వీఎస్ పాఠశాలకు చెంది న విద్యార్థులు విజేతగా నిలిచారు. స్థాని క లక్ష్మీ నగర్ పాఠశాల విద్యార్థులు మూ డో స్థానానికి పరిమితమయ్యారు. విజేత లను జనవిజ్ఞాన వేదిక జిల్లా గౌరవాధ్య క్షులు బొడ్డేపల్లి జనార్దన రావు విజేత లను ప్రకటించారు. వీరికి ఎండిఓ కే వాసుదేవరావు, ఎంఈఓ రాజేంద్రప్రసాద్, విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో జెవివి గౌరవ అధ్యక్షు లు బొడ్డేపల్లి మోహన్ రావు, శ్యామల రావు, హెచ్ వి సత్యనారాయణ, భాస్క ర్ రావు, జనార్దన్ రావు బెండి సూర్య నారాయణ, వివిధ పాఠశాలల ప్రధానో పాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యా ర్థులు పాల్గొన్నారు.

చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్

విశాలాంధ్ర -రణస్థలం: సమాజంలో శాస్త్ర సాంకేతిక రంగాలలో ఎంతో అభివృద్ధి చెందుతున్న ప్పటికీ, ఇంకనూ మూఢనమ్మకాలు కొనసాగుతునే ఉన్నాయి. చిన్ననాటి నుండే మూఢనమ్మకాలను పారద్రోలి శాస్త్రీయ దృక్పథం వైపు అడుగులు వేయించాలనే దృక్పథంతో "జనవిజ్ఞానవేదిక", హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహించే "చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్" పరీక్షలో మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి, జిల్లా స్థాయికి ఎంపికైన "శ్రీ నారాయణ స్కూల్ - కోష్ట" విద్యార్థులు ఎస్.రాజ్ కుమార్ (పదవ తరగతి), 2) ఎం.పల్లవి(9వ తరగతి), ఎస్.మనోహర్ (ఎనిమిదవ తరగతి), వీరికి కె. గోపి గైడ్ టీచర్ గా వ్యవహరించారు.వీరు రణస్థలం మండలం తరుపున జిల్లా స్థాయిలో పాల్గొననున్నారు.వీరిని పాఠశాల డైరెక్టర్ కెల్ల. మంజుభార్గవి, కరస్పాండెంట్ కెల్ల గోవింద, ప్రిన్సిపాల్ గౌరినాయుడు, ఉపాధ్యాయ సిబ్బంది అభినందనలు తెలిపారు.

మహిళామెడలో బంగారం చైన్ స్నాచింగ్

విశాలాంధ్ర -వజ్రపుకొత్తూరు : మండలం ఉద్దానం మెళియాపుట్టి గ్రామానికి చెందిన బొమ్మాళి సరోజనమ్మ మెడలో ఉన్న బంగారం గొలుసును గుర్తు తెలియని వ్యక్తులు లాక్కొని వెళ్లిపోయినట్లు ఎఎస్ఐ జూన్నారావు చెప్పారు. ఆయన అందించిన వివరాలు మేరకు మంగళవారం ఉదయం మండలం ఉద్దానం మెళియాపుట్టి నుండి పలాస మండలం గరుడిఖండికు బొమ్మాళి లక్ష్మయ్య అతని భార్యా సరోనమ్మలు ద్విచక్రవాహనంపై వెళుతుండగా బెండిగేటు కూడలి వద్ద గుర్తుతెలియని యువకుడు సరోనమ్మ మెడనుండి సుమారు తులంన్నర బరువు ఉండే బంగారం చైనన్ను తెంపుకొని వెళ్ళిపోయాడు. వెంటనే అతనికోసం చుట్టుప్రక్కల వారు గాలించినా అప్పటికే అగంతకుడు పాతరయ్యాడు. ఈ సంఘటనపై బాధితురాలు సరోనమ్మ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసునమెదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఎఎస్ఐ చెప్పారు.

గాంధీజీ, శాస్త్రీజీ చిత్రాల రూపకర్త కేతా

విశాలాంధ్ర-పొందూరు: బుధవారం జాతిపిత మహాత్మా గాంధీజీ,నాటి దివంగత ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి నేపథ్యంలో స్థానిక చిత్రకారుడు కేతా శ్రీనివాస్ ఆ మహానుభావుల తైలవర్ణ చిత్రాలను రూపొందించారు. ఈ చిత్రాలు ఎంతో సహజసిద్ధంగా ఉండి ఆకట్టుకుంటున్నాయి.గత పదిహేను ఏళ్ళుగా ఎన్నో తైలవర్ణ చిత్రాలను గీసి ప్రశంసలు అందుకుంటున్నారు. ఇంతవరకు దాదాపుగా 150 చిత్రాలను గీశారు. కళింగాంధ్రలో నాటి ప్రఖ్యాత కవి అడిదం సూరకవి చిత్రం ఎక్కడా దొరక్కపోతే భక్తి సమాచారం మాసపత్రిక(విజయనగరం) కోరిక మేరకు ఓ ఊహా చిత్రాన్ని శ్రీను రూపొందించి కృతకృత్యుడయ్యాడు. ముంబయిలోని ఓ విద్యాలయం నిర్వహించిన చిత్రకళా ప్రదర్శనలో సైతం పాల్గొన్నాడు.ఏకలవ్యుని తరహాలో చిత్రకళలో రాణించడం ఎంతయినా అభినందనీయం.

ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని

విశాలాంధ్ర -పొందూరు: మండలం తాడివలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బల్ల కంటయ్య మరియు నేషనల్ గ్రీన్ కోర్ క్లస్టర్ సమన్వయ కర్త పూజారి హరిప్రసన్న ఆధ్వర్యంలో పాఠశాల పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత నెల 17 వ తేదీ నుంచి అక్టోబర్ 2 వరకు జరుగుతున్న స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ ను నిషేధించాలని, ప్లాస్టిక్ వస్తువులను వాడటం వల్ల పర్యావరణానికి తీవ్ర విఘాతం కలుగుతుందని విద్యార్థులకు వివరించారు. అంతేకాకుండా పాలిథీన్ సంచులు విపరీతంగా వాడటం మూలంగా మూగజీవులు చనిపోతున్నాయని తెలిపారు. ప్రతి విద్యార్థి గుడ్డ సంచులను వాడటం అలవాటుగా మార్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు ధవళ పెంటయ్య, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు గోపాలశెట్టి సాయికుమార్, సైన్స్ ఉపాధ్యాయులు రావాడ పాపారావు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తరాంధ్రకు ఉత్తి హామీలేనా...!

- ప్రాంతీయ మండళ్లు ఏర్పాటు చేయాలి
- పేడాడ అభ్యర్థన

విశాలాంధ్ర-ఆమదాలవలస: ఒక రాష్ట్రంలో ప్రాంతాల వారీగా సమ తూకంలో అభివృద్ధి జరగాలంటే ప్రాంతీ య మండళ్ల ఏర్పాటే శరణ్యమన్న అభి ప్రాయం మరోసారి ప్రజాబాహుళ్యంలో చర్చనీయాంశమైంది అని టిడిపి నాయ కులు, విశ్రాంత తహసిల్దార్, రాష్ట్ర రెవె న్యూ విశ్రాంత ఉద్యోగుల సంఘ అధ్య క్షులు పేడాడ జనార్ధన రావు అన్నారు. మంగళవారం తన నివాసంలో విలేక రులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో ప్రాంతాల వారీగా పరికిస్తే ఉత్తరాంధ్ర దాదాపు అన్ని రంగాలలో వెనుకబడి పోతోందన్న ఆవేదన ప్రజలలో స్పష్టంగా కనిపిస్తోంది అని తెలిపారు. గతంలో విశాఖ కేంద్రంగా అభివృద్ధికి బాటలు పడినా వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరోగమన బాట పట్టింది. కొండ నాలుక్కి మందేస్తే ఉన్న నాలుక ఊడిందన్నట్లు అటు ప్రజా ప్రతినిధులు, ఇటు అధికా రుల ములాఖత్ కారణంగా ఉత్తరాంధ్ర లోనే భయానక పరిస్థితులు ఏర్పడ్డాయి. ఆక్రమణలు, అవినీతి వంటి వ్యవహారా లు పెరిగాయి. ఇతర ప్రాంతాల నుంచి గూండాలు, రౌడీలు రావడం, కబ్జాలకు పాల్పడడం విశాఖ నుంచి శ్రీకాకుళం వరకు పెరిగిపోయింది అని అప్పట్లో వైసీపీ మంత్రి ధర్మాన ఈ రౌడీగ్యాంగ్ల గురించి బహిరంగంగానే తన అసంతృప్తి ప్రకటించిన సంగతి గమనార్హం! విశాఖ స్టీల్ ప్లాంట్ వ్యవహారం మొదలుకొని , ఎన్టీఆర్ సృజల స్రవంతి, సాగు, తాగు నీటి ప్రాజెక్ట్ లు ఇలా అన్నింటి విషయం లోనూ ఉత్తరాంధ్రకు ఉత్తిచేతులే చూపి స్తున్నారన్న ఆవేదన ప్రజలలో కనిపిస్తోం ది అని అభిప్రాయపడ్డారు. దీనికి తాజా ఉదాహరణగా ఇటీవల కేంద్ర కేంద్ర టూరి జం మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ని కల సి మన రాష్ట్రంలోని పర్యాటక ప్రాజెక్టుల గురించి రాష్ట్ర టూరిజం, సంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ చర్చించి నిధులను సమీకరించే ప్రయత్నాలను ముమ్మరం చేశారు. తాజా గా సుమారు వెయ్య కోట్ల రూపాయిల ను పర్యాటకాభివృద్ధికి నిర్దేశించగా వీటిలో 500 కోట్లు అమరావతికి, మరో 500 కోట్ల రూపాయిలు కర్నూలు జిల్లా సంగమేశ్వరం, కృష్ణా జిల్లా సూర్యలంక బీచ్, గోదావరి పరీవాహక ప్రాంతాల అభివృద్ధికి ఖర్చు చేస్తామని వెల్లడించా రు. దీనిలో ప్రస్తుతం ఆరు జిల్లాలు కలి గిన ఉత్తరాంధ్రకు కేటాయింపులు లేకపో వడంతో పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే వైసీపీ పాలనలో ఫ్లోటింగ్ బ్రిడ్జి వంటి హాస్యాస్పద పర్యాట కంతో ఉత్తరాంధ్రలో పర్యాటకుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. రాష్ట్రంలో 71 శాతం ఆదాయం కేవలం ఆధ్యాత్మిక పర్యాటకం వలన లభిస్తుండగా, రాష్ట్ర జిఎస్డిపిలో 7.1 శాతం పర్యాటకం ద్వారానే సమకూరుతుంది. దీనిలో ఉత్త రాంధ్ర వాటా ఒకప్పుడు చాలా ఎక్కువ ఉండేది. కానీ ఇప్పుడది తిరోగమించ డంతో సమస్యలు పెరిగాయి. హెూటళ్లు, రవాణా, కొనుగోళ్లు వంటి రంగాలపైఈ ప్రభావం పడి ఉత్తరాంధ్రలో వాణిజ్యం కూడా దెబ్బతినే దుస్థితి దాపురించింది అని ఆవేదన చెందారు. ఇప్పటికే విజ యనగరం , శ్రీకాకుళం వంటి జిల్లాలు దశాబ్దాల తరబడి వెనుకబడి ఉన్నా వీసమెత్తు ప్రగతికూడా సాధ్యపడడం లేదు. దీనికి కొనసాగింపుగా పాలకుల వ్యవహారశైలితో ప్రజల్లో అలజడి ప్రారం భమైంది. సరిగ్గా ఇప్పుడే జనాభా, అభి వృద్ధి ఆధారంగా నిధులను కేటాయించే అవకాశం కలిగిన ప్రాంతీయ మండళ్ల ప్రస్తావన మొదలైంది. ప్రాంతీయ మండ ళ్లు ఉంటే అవసరమైన సౌకర్యాల కల్ప నకు, నిధుల సాధనకు అవకాశం ఉం టుంది అని అభిప్రాయపడ్డారు. ప్రజాప్రతి నిధులంతా ఒక ఛైర్మన్ పర్యవేక్షణలో త మ ప్రాంతానికి కావలసిన ప్రధాన అంశా ల ఆధారంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై వత్తిడి తెచ్చే అవకాశం ఉంటుంది.

ప్రాంతీయ మండళ్లు అవశ్యం... ఉత్తరాంధ్ర వంటి వెనుకబడిన ప్రాంతాల ప్రగతికి దోహదపడే ప్రాంతీయ మండళ్ల ను కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయా లని టీడీపీ నేత, విజయనగరం జిల్లా కాళింగ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, విశ్రాంత తహసీల్దార్ పేడాడ జనార్ధన రావు కోరారు. ఇప్పటికే దేశంలో 5 జోన ల్ వ్యవస్థను కేంద్రప్రభుత్వం ఏర్పాటు చేసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. దక్షిణ ప్రాంతీయ మండలిలో ఆంధ్ర, తె లంగాణ రాష్ట్రాలు ఉన్నాయని చెప్పారు. అదే పద్ధతిలో రాష్ట్రంలో కూడా ఇటువం టి ప్రాంతీయ మండళ్ల ఏర్పాటుతో ప్రగతి పరుగులు తీయగలదన్నారు. గత ప్రభు త్వ హయాంలో ఉత్తరాంధ్రను కేవలం దోచుకోవడానికే వైసీపీ నేతలు ప్రయత్నిం చారని ఆయన ఆరోపించారు. ప్రస్తుతం ఉత్తరాంధ్రలో పర్యాటకానికి సంబంధించి గ్రామీణ పర్యాటకం, అగ్రి టూరిజం, హెరి టేజ్, బౌద్ధ పర్యాటకం,ఎకో-టూరిజం, బీచ్ మరియు నీటి ఆధారిత పర్యాటక సాహసం మరియు వినోద పర్యాటకం మతపరమైన, వంటకాలు, ఆధ్యాత్మికం/సంక్షేమం, బాధ్యతాయుతమైన పర్యా టకం మూలికలు, ఔషధాల, అటవీ జంతువుల సందర్శన వంటి అంశాలలో విశేష అవకాశాలు ఉన్నాయని పేడాడ జనార్ధనరావు తెలిపారు. దేశవ్యాప్తంగా తమిళనాడు ఏటా 11 కోట్ల మంది పర్యా టకులతో అగ్రగామిగా ఉంది. తర్వాత 10.9 కోట్లతో ఉత్తరప్రదేశ్, 9.3 కోట్లతో ఆంధ్రప్రదేశ్, 8.1 కోట్లతో కేరళ తొలి నా లుగు స్థానాలలో ఉన్నాయని వివ రించా రు. ఆంధ్రప్రదేశ్లో తిరుపతి తర్వాత ఉత్తరాంధ్రకే అవకాశాలు ఉన్నాయని కానీ వీటిపై నిర్లక్ష్యం వహించడం తగదని అన్నారు. రాష్ట్రంలోని 12 జిల్లాల్లో 373 బీచ్ల అభివృద్ధి చేస్తామని, ఉత్తరాంధ్ర లోని బీచ్లకు మహర్దశ పట్టిస్తామన్న గత పాలకుల మాటలు నీటి మూటల య్యాయని అన్నారు. ఇప్పటికైనా కూట మి ప్రభుత్వం ఉత్తరాంధ్ర ప్రగతికి , మరో వైపు పర్యాటకానికి చేయూతనివ్వాలని పేడాడ జనార్ధనరావు అభ్యర్థించారు. వచ్చే సెప్టెంబర్ 27వ తేదీన నిర్వహించే పర్యాటక దినోత్సవం నాటికి కార్యాచర ణలో చూపించాలని ఆయన కోరారు. వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో 30 సం వత్సరాలు వెనక్కి వెళ్లిపోయిన ఆంధ్ర ప్రదేశ్ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తిరిగి ప్రగతిపథంలో నడి పిస్తున్న వేళ ఉత్తరాంధ్రకు గట్టిమేలు చేయాలని, ఆమేరకు మంచి జరుగు తుందన్న ఆశాభావం అందరిలో ఉందని పేడాడ జనార్ధనరావు అన్నారు.

ఘనంగా ముందస్తు దసరా సంబరాలు

విశాలాంధ్ర-పొందూరు : అన్ని మతాల పండుగలు ఐక్యతా భావానికి నాంది పలుకుతాయని, లౌకిక భావనలకు దోహదం చేస్తాయని పలువురు ఉపాధ్యాయులు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక భాష్యం పాఠశాలలో ముందస్తు దసరా సంబరాలను అత్యంత వేడుకగా నిర్వహించారు. బాలికలు దుర్గాదేవి అవతార రూపాలను సంప్రదాయ బద్ధంగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన నృత్య, గీత ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ నెల 3 నుంచి తమ, తమ గ్రామాల్లో జరిగే నవరాత్రి ఉత్సవాలలో విద్యార్థులు పాల్గొని శారదా మాత కృపకు పాత్రులు కావాలని ఉపాధ్యాయులు కోరారు. పాఠశాల ప్రిన్సిపాల్ టి.సుబ్రహ్మణ్యం, ప్రధానోపాధ్యాయిని నీలిమ, ఉపాధ్యాయులు ఆధ్వర్యం వహించారు. తొలుత దుర్గాదేవి కి సామూహిక వందనం సమర్పించారు.

విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ

విశాలాంధ్ర-సంతబొమ్మాళి... ఈ మండలం సూరాడ వానిపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు జిల్లా మత్స్య కార సహకార సంఘం డైరెక్టర్ సూరాడ జోగారావు స్వంతంగా పెన్నులు, నోట్ బుక్స్అం దించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్దులు బాగా చదువుకొని ఉన్నత స్థాయి కు ఎదిగి గ్రామానికి , తల్లిదండ్రుల కు మంచి పేరు తేవాలని అన్నారు.ఈ కార్యక్రమం లో ప్రధాన ఉపాధ్యాయులు మూల రవికుమార్, ఉపాధ్యాయులు దుర్గారావు పాల్గొన్నారు.

రహదారి ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-టెక్కలి: మండలంలో స్థానిక మునసబుపేట గ్రామ సమీపంలో మంగళవారం సాయంత్రం జరిగిన రహదారి ప్రమాదంలో తేలినీలాపురం గ్రామానికి చెందిన దుష్యంత్ తీవ్రంగా గాయాల పాలయ్యాడు. ద్విచక్ర వాహనంపై వ్యక్తి వెళ్తుండగా ప్రమాదవశాత్తూ ఆర్టీసీ బస్సును బలంగా ఢీకొనింది. క్షతగాత్రుడిని 108 సహాయంతో చికిత్స కోసం టెక్కలి జిల్లా ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం శ్రీకాకుళం కి రెఫర్ చేశారు. దుష్యంత్ కు భార్య, ఓ చిన్నారి ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు. విషయం తెలుసుకున్న కుటుంబీకులు కన్నీరుమున్నీరయ్యారు.

వనాలతోనే మానవ మనుగడ సాధ్యం

వమ్మరవెల్లి డైట్ కళాశాలలో వనం మనం కార్యక్రమంలో ఎమ్మెల్యే గొండు శంకర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్ (గార): వనాల సంరక్షణతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందని శ్రీకాకుళం ఎమ్మెల్యే గుండు శంకర్ అన్నారు. మండలంలోని వమ్మరవల్లి డైట్ కళాశాలలో వనం మనం కార్యక్రమంలో మంగళవారం ఎమ్మెల్యే శంకర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలోని సరస్వతి దేవి విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ మొక్కలు నాటడం, సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత కావాలని పిలుపునిచ్చారు. వాతావరణంలో పెరుగుతున్న కాలుష్యాన్ని నియంత్రించడానికి మొక్కలు పెంచడం తప్పనిసరి అని చెప్పారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు ఎంతకైనా దోహదం చేస్తాయని రాష్ట్ర ప్రభుత్వం అందుకే ఎంతో ప్రతిష్టాత్మకంగా వనం మనం కార్యక్రమాలను నిర్వహిస్తుందని అన్నారు. అకస్మాత్తుగా భారీ వర్షాలు కురిసే వరదలు రావడం, ఎండ తీవ్రత అధికంగా ఉండడం వంటి మార్పులు చెట్ల నరికి వేయడం వలన కలుగుతోందని సూచించారు. ఇప్పటికైనా ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా రెండు మొక్కలు నాటి, వాటిని సంరక్షించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డైట్ కళాశాల ప్రిన్సిపల్ తిరుమల చైతన్య, ఇతర అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రంలో వెంటిలేటర్ నుంచి ఆక్సిజన్ వరకు పాలన తీసుకొచ్చాం.

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చినాడు.

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : జగన్ రెడ్డి పాలనలో రాష్ట్ర పాలన వెంటిలేటర్ స్థాయికి వెళ్లిపోయిందని, ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో వందరోజుల పాలనలో వెంటిలేటర్ స్థాయి నుంచి ఆక్సిజన్ స్థాయికి తీసుకువచ్చామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మార్కెటింగ్ శాఖ మత్స్య శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు ధ్వజమెత్తారు. మంగళవారం సంతబొమ్మాళి మండలం నరసాపురం పంచాయతీలో సామాజిక పింఛన్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వెంటిలేటర్ అంటే మనిషి చివరి జీవితంలో తన బంధువులు వచ్చినంత వరకు వెంటిలేటర్ ఉంటుందని, తీసిన వెంటనే చనిపోతారని అటువంటి స్థాయికి గత ప్రభుత్వం ఈ రాష్ట్రాన్ని తీసుకువచ్చిందని ఆయన అన్నారు. గత ప్రభుత్వం హయాంలో 1200 లక్షల కోట్ల రూపాయలు అప్పు చూపించారని, ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక పరిస్థితుల్లో ఉందని ఆయన అన్నారు. దీపావళికి ప్రతి ఇంటికి మూడు గ్యాస్ సిలిండర్లు అందించే చర్యలు చేపడుతున్నామని, అనంతరం ఉచిత బస్సు సర్వీసు, విద్య దీవన వంటి పథకాలు కొనసాగిస్తామని అన్నారు. 12 లక్షల కోట్ల రూపాయలు అప్పు చూపించిన గత ప్రభుత్వం, మూడు లక్షల రూపాయలు బటన్ నొక్కి సంక్షేమ పదాలు పథకాలు ఇచ్చామని అన్నారని, మిగతా తొమ్మిది లక్షల కోట్ల రూపాయలు ఎవరి జోబిల్లోకి వెళ్లయని అచ్చం నాయుడు ప్రశ్నించారు. అలాగే 400 కోట్ల రూపాయలతో టెక్కలి నియోజకవర్గం లో మంచినీటి సౌకర్యాన్ని కల్పించే చర్యలు చేపడతామని ఆయన అన్నారు. గత ఐదు సంవత్సరాలు కాలంలో టెక్కలి నియోజకవర్గం లో రోడ్లు అదే గోతులతో ఉన్నాయని ఆయన అన్నారు నిరుద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగాలు దొరకడం కష్టతరమైన ఈ రోజుల్లో, మూలపేట పోర్టు పూర్తయిన తర్వాత, ప్రభుత్వ భూమిని తీసుకొని నిరుద్యోగులకు రుణాలు ఇప్పించి స్వయం ఉపాధి కల్పించే చర్యలు కూటమి ప్రభుత్వం ఆలోచన చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కోటబొమ్మాళి మాజీ పఎసిఎస్ అధ్యక్షులు కింజరాపు హరివరప్రసాద్, నరసాపురం ఎంపీటీసీ మోడీ రామచంద్రరావు, మండల తెలుగుదేశం పార్టీ కార్యదర్శి రెడ్డిఅప్పన్న, కోటబొమ్మలి మాజీ ఎంపీపీ వెలమల విజయలక్ష్మి, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పుక్కళ్ళ శ్రీనివాసరావు, సుగ్గు స్వరూప్ రెడ్డి, ఎంపీడీవో ప్రేమలీల తో పాటు తెలుగుదేశం పార్టీనాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధికారులు ఉన్నారు.

పారిశుధ్యంతోనే పరిశుభ్రత

జూనియర్ కోర్టు సివిల్ కోర్టు జడ్జి బి. జ్యోత్స్న

విశాలాంధ్ర-పొందూరు: పారిశు ద్యం మెరుగుపరచడం ద్వారానే ఆరోగ్యవంతమైన సమా జం ఏర్పడుతుందని పొందూరు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి బి. జ్యోత్స్న అన్నారు. స్వచ్ఛతే సేవా హెూ కార్యక్రమం లో భాగంగా మండల కేంద్రంలో కోర్టు ఆవరణ,మంగళవారం పారిశుద్ధ్య కార్య క్రమాలు నిర్వహించారు. ఊడ్జి జ్యోత్స్న స్వయంగా చీపురుపట్టి కోర్టు ఆవరణలో పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. వసతిగృహంలో న్యాయ విజ్ఞాన సదస్సు పొందూరులో ఉన్న పోస్టుమెట్రిక్ బాలికల వసతిగృహంలో న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. విద్యార్థులకు సలు చట్టాలు సెక్షన్లపై అవగాహన కల్పించారు.. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు, హాస్టల్ మేట్రిన్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

మహిళ మెడలో పుస్తెలతాడు చోరీ

విశాలాంధ్ర-సోంపేట : ఈ మండలం కొర్లాం గ్రామం వద్ద మంగళవారం సాయంత్రం పొలం పనులు ముగించుకుని రోడ్డుపైకి వస్తున్న కలిపిల్లి పుణ్యావతి అనే మహిళ మెడ నుంచి మూడు తులాల బంగారు పుస్తెలతాడును అగంతకులు బలవంతంగా లాక్కుని వెళ్లిపోయారు. సదరు మహిళ ఇంటికి వెళ్లే క్రమంలో మాటు వేసిన దుండగులు చైన్ స్నాచింగ్కు పాల్పడ్డారు. సోంపేట పట్టణంలో ఇదే తరహా సంఘటన జరిగి ప్రజలు మరువక ముందే కొర్లాంలో కూడా ఈ ఘటన చోటు చేసుకోవడంతో కొర్లాంతో పాటు చుట్టుప్రక్కల గ్రామాలు ఉలిక్కిపడ్డాయి. జరిగిన ఘటనపై బారువ పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వడంతో వారు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు. జరిగిన ఘటన పట్ల బాధిత మహిళ తీవ్ర ఆవేదనకు గురయ్యింది.

పూర్వ విద్యార్థులు ఆర్థికసాయం

విశాలాంధ్ర -కవిటి: కవిటి గ్రామానికి చెందిన పొల్లాయి. మండల నాగభూషణం గత కొంత కాలంలో ఆనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఇప్పటికే .25 లక్షల రూపాయలు వరకు ఖర్చు చేశారు. ప్రస్తుతం ఐసీయులో ఉన్న అతను కొలుకోవడానికి మరికొన్ని రోజులు సమయం పట్టే అవకాశం ఉంది. విషయం తెలుసుకున్న బాల్యమిత్రులు ఈదుపురం హైస్కూల్లో 1994 95లో 10వ తరగతి చదువుకున్నవారంతా మంగళవారం నాగభూషణంకు రూ. 30 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమం లో బాల్యమిత్రులు ఆర్ దేవరాజు, ఎన్.ప్రసాద్, భగీరధి మజ్జి, గిరిధర,మార్కొండేయ మజ్జి తదితరులు పాల్గొన్నారు.

సామాజిక బాధ్యత గల పాలన బాబు ప్రభుత్వం

విశాలాంధ్ర-కొత్తూరు : సామాజిక బాధ్యతతో సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వాన కూటమి ప్రభుత్వం పాలన సాగుతుంది అని ఎంఎల్ఏ మామిడి గోవిందరావు అన్నారు మంగళవారం మండలం గూన భద్ర ఆర్.ఆర్ కొలనీలో సామాజిక పింఛన్ల పంపిణీలో ముఖ్యాతిథిగా పాల్గొని మాట్లాడారు పేదలకు ప్రతి నెల ఒకటో తేదీ ఒక పండగా అని అన్నారు. ఈ. సందర్భంగా ఏం.ఎల్.ఏ మామిడి పించేన్లను అందజేశారు ఈ. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసీ వర.ప్రసాద్ రావు, ఏ.మాధవరావు, ఎల్.తాత బాబు, వై.దాస్నాయుడు, ఏం.గాంధీ, ఎల్.రవి బీజేపీ నాయుకులు వి..ప్రసాద్ రావు తదితరులున్నారు.

సెల్టవర్ పనులు వేగవంతం చేయాలి

విశాలాంధ్ర-సోంపేట/కంచిలి : కంచిలి మండలం పెద్దశ్రీరాంపురం గ్రామంలో నిర్మిస్తున్న బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్ నిర్మాణ పనులు మరింత వేగవంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును కంచిలి మండలం సీనియర్ టీడీపీ నాయకుడు మాదిన రామారావు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం శ్రీకాకుళంలో మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు. పెద్దశ్రీరాంపురం పరిసర గ్రామాలకు నెట్వర్క్ సమస్య చాలా ఇబ్బందికరంగా ఉందని పేర్కొన్నారు. అలాగే సోంపేట రైల్వేస్టేషన్ను అభివృద్ధి చేయాలని వినతిపత్రం అందజేశారు. రైల్వేస్టేషన్లో అనేక సమస్యలు వెంటాడుతున్నాయని వివరించారు.

ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై అవగాహన

విశాలాంధ్ర-సోంపేట : రాబోవు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరు నమోదుపై మండల పీఆర్టియు శాఖ మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించింది. మండలంలో వివిధ పాఠశాలలను సందర్శించి ఓటరుగా నమోదయ్యే విధానంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో దాలిబందు, చంద్రశేఖర్, జోగారావు, తారకేశ్వరరావు, పురుషోత్తం, వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అండగా కూటమి ప్రభుత్వం

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: ప్రజలకు కూటమి ప్రభుత్వం అండగా నిలిచిందని ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు అన్నారు. మండలం అజ్జరాంలో నిర్వహించిన పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెలా ఒకటో తేదీన ఇంటింటా పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. వృద్ధులకు, వితంతవులకు, వికలాంగులకు సామాజిక పింఛను ఆసరాగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బెండు మల్లేశ్వరరావు, మాజీ సర్పంచ్ బోర శ్రీ నివాసరావు తదితరులు పాల్గొన్నారు.